క్లుప్తంగా

ఉక్కుమహిళ ఇందిరా గాంధీ



ఇందిరా గాంధీ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

శ్రీకాకుళం అర్బన్: దేశాభివృద్ధికి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్న మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ఉక్కుమహిళగా పేరుపొందారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సనపల అన్నాజీరావు అన్నారు. ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం శ్రీకాకుళం ఇందిరా విజ్ఞానభవన్‌లో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంబటి కృష్ణారావు, నాయకులు రెల్ల సురేష్, కె.ఎల్.ఈశ్వరి, నర్సింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



లబ్ధిదారులకు బుక్‌లెట్ అందజేస్తున్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు

గార: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని వైఎస్సార్ సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. మంగళవారం వాడాడ పంచాయతీలోని రెడ్డిపేట, కొత్తూరు, అయ్యవారిపేట గ్రామాల్లో ఎంపీపీ గొండు రఘురామ్ అధ్యక్షతన గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. పైసా అవినీతి లేకుండా పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ సుంకాన సురేష్, పార్టీ కన్వీనర్ పీస గోపి, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ ముంజేటి కృష్ణమూర్తి, జేసీసీ అధ్యక్షుడు కొయ్యాన నాగభూషణం, కోట రామారావు, అరవల రామకృష్ణ, యాళ్ల నారాయణమూర్తి, గుజ్జల అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులకు అవకాశం



మాట్లాడుతున్న తహశీల్దార్ వెంకటరావు

శ్రీకాకుళం రూరల్: ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులకు డిసెంబర్ 9లోగా దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ ఎస్.వెంకటరావు, ఎన్నికల డీటీ హేమసుందర్ సూచించారు. శ్రీకాకుళం అసెంబ్లీ నియోజకవర్గంలోని రాజకీయ పార్టీల ప్రతినిధులు మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 4,5, డిసెంబర్ 2, 3 తేదీల్లో ఓటర్ల నమోదుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. బీఎల్ఓలు పోలింగ్ స్టేషన్లువద్ద అందుబాటులో ఉంటారన్నారు. కార్యక్రమంలో వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ధర్మ స్వరూపుడు శ్రీరాముడు



వక్తను సత్కరిస్తున్న మందిర సభ్యులు

శ్రీకాకుళం కల్చరల్: ధర్మాని ఆచరించడాన్ని లోకానికి తెలియజేసిన శ్రీరాముడు ధర్మస్వరూపుడని పైడి హరనాథరావు అన్నారు. స్థానిక ఉపనిషన్మందిరంలో వాల్మీకీ జయంతి ఉత్సవాల సందర్భంగా మంగళవారం రావణ-మారీచ ధర్మ సంవాదంపై ప్రసంగం జరిగింది. ముందుగా వక్తను మందిరం సభ్యులు సత్కరించారు. కార్యక్రమంలో భాస్కరభట్ల శ్రీరామశర్మ, కనకరాజు, తాడు, వెంకటరావు, విశ్వేశ్వరరావు, గోవిందరావు, మణి, సత్యవతి పాల్గొన్నారు.

ఘనంగా సాక్షి స్పెల్ బీ పోటీలు



పరీక్ష రాస్తున్న విద్యార్థులు

శ్రీకాకుళం న్యూకాలనీ: కొత్త విద్యా సంవత్సరంలో సాక్షి స్పెల్ బీ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సాక్షి మీడియా ఆధ్వర్యంలో ఏటా స్పెల్ బీ, మ్యాథ్స్ బీ కాంటెస్ట్‌లను నిర్వహిస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఈ ఏడాది జిల్లా కేంద్రంలోని బ్యాంకర్స్ కాలనీలో సాయి ప్రియదర్శినీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విశాఖ స్కూలులో మంగళవారం సాక్షి స్పెల్ బీ కాంటెస్ట్ పరీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ డాక్టర్ కె.మధుసూదన్, హెచ్‌ఎం పి.రామారావు, ఉపాధ్యాయులు సునీత, పార్వతి, దేవి పాల్గొన్నారు.

భారత ఐక్యతకు చిహ్నం పటేల్



శ్రీకాకుళం క్రైమ్ : యూనిటీ రన్‌లో అధికారులు, విద్యార్థులు



శ్రీకాకుళం క్రైమ్ : ఏడురోడ్ల కూడలి వద్ద మానవహారంగా ఏర్పడిన దృశ్యం



శ్రీకాకుళం న్యూకాలనీ: ర్యాలీగా వెళ్తున్న మహిళా కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు



శ్రీకాకుళం అర్బన్: పటేల్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న ఉపాధి కల్పనాధికారి సుధ, కమిటీ ప్రతినిధులు

శ్రీకాకుళం అర్బన్: అఖండ భారతావని ఐక్యత కోసం అహర్నిశలూ కృషిచేసిన మహోన్నత వ్యక్తి సర్దార్ వల్లభాయి పటేల్ అని జిల్లా ఉపాధికల్పనాధికారి కె.సుధ అన్నారు. పటేల్ 1జయంతి సందర్భంగా శ్రీకాకుళం శాంతినగర్‌లోగల స్వాతంత్ర్య సమరయోధుల స్మృతివనంలో ఆయన విగ్రహానికి గాంధీ మందిర కమిటీ ప్రతినిధులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అవధానపండితులు పైడి హరనాధరావు పటేల్‌పై గేయం ఆలపించారు. విశ్రాంత ఉపాధ్యాయుడు గొలివి శ్రీరామ్మూర్తి గాంధీ మందిర నిర్వహణ కోసం రూ.10వేలు విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో మందిర కమిటీ ప్రతినిధులు జామి భీమశంకరరావు, బరాటం లక్ష్మణరావు, నటుకుల మోహన్, కొంక్యాణ వేణుగోపాల్, పొన్నాడ రవికుమార్, డా.బాడాన దేవభూషణరావు, కె.సత్యం, మెట్ట అనంతభట్లు, పి.అప్పారావు, నిక్కు అప్పన్న, మహిబుల్లాఖాన్, జి.చిన్నారావు, తేజ తదితరులు పాల్గొన్నారు.

– శ్రీకాకుళం క్రైమ్ : అనేక సంస్థానాలను భారత్‌లో విలీనం చేసి దేశాన్ని ఏకతాటిపై తెచ్చిన మహనీయుడు పటేల్ అని జిల్లా అదనపు ఎస్పీ (క్రైమ్) టి.పి.విఠలేశ్వరరావు అన్నారు. పటేల్ జయంతి సందర్భంగా రాష్ట్రీయ ఏక్తాదివస్‌లో భాగంగా ఎస్పీ జి.ఆర్.రాధిక ఆదేశాల మేరకు నగరంలో మంగళవారం ఉదయం ఆరుగంటలకు ఐక్యతా పరుగును (యూనిటీ రన్) నిర్వహించారు. ఆర్ట్స్ కళాశాల నుంచి ఏడు రోడ్ల కూడలి వరకు జరిగిన ర్యాలీలో పోలీసు అధికారులు, యువత, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని మానవహారంగా ఏర్పడ్డారు. కార్యక్రమంలో శ్రీకాకుళం సబ్ డివిజనల్ డీఎస్పీ యర్రగుంట శృతి, ఏఆర్ డీఎస్పీ ప్రసాద్, రెండో పట్టణ సీఐ పప్పల శ్రీనివాసరావు, ఆర్ఐ డి.సురేష్, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా డిగ్రీ (అటానమస్) కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్ యూనిట్ 1,2,3 సంయుక్త ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి పురస్కరించుకుని 'జాతీయ ఐక్యతా దినోత్సవం నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సూర్యచంద్రరావు ఆధ్వర్యంలో విద్యార్థులు, అధ్యాపకులతో సమైక్యత ప్రతిజ్ఞ చేయించి ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి.శంకరనారాయణ, అకడమిక్ కో-ఆర్డినేటర్ చింతాడ కృష్ణారావు, ఐ.క్యు.ఎ.సి. కోఆర్డినేటర్ ఎస్.పద్మావతి తదితరులు పాల్గొన్నారు. ఎల్ఐసీ కార్యాలయం సమీపంలో ఉన్న కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన ఐక్యతా దినోత్సవంలో కళాశాల డైరెక్టర్ బీఎస్ చక్రవర్తి, ప్రిన్సిపాల్ కె.శివశంకర్, ఎన్ఎస్ఎస్ పీవో మజ్జి శ్రీనివాసరావు, మౌనిక, కమల్‌కుమార్, విద్యార్థినులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం న్యూకాలనీ: దేశం యావత్తు ఐక్యంగా ఉన్నప్పుడే మంచి ఫలితాలు వస్తాయని హయాతీనగరంలోని మహాత్మజ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల ఏపీ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ జి.స్వరాజ్యలక్ష్మి అన్నారు. పటేల్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం జాతీయ ఐక్యతా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు చిరస్మరణీయం

రణస్థలం: దేశ స్వాతంత్ర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలు చిరస్మరణీయమని వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో పటేల్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మహంతి పెదరామినాయుడు, మండల జేసీఎస్ ఇంచార్జి చిల్ల వెంకటరెడ్డి, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

ధర్మవరం గ్రంథాలయంలో..

ఎచ్చెర్ల క్యాంపస్: ధర్మవరం గ్రంథాలయంలో భారత రత్న, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని నిర్వహించారు. పటేల్ చిత్రపటానికి గ్రంథాలయ అధికారి మలిపెద్ది చంద్రశేఖర్ నివాళులర్పించారు. గ్రంథాలయ సహాయకులు బి.సూర్యనారాయణ, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీలో..

ఎచ్చెర్ల క్యాంపస్: జాతీయ సమైఖ్యతతోనే ప్రగతి సాధ్యమని శ్రీకాకుళం రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం శ్రీకాకుళం క్యాంపస్ డైరెక్టర్ ప్రొఫెసర్ పెద్దాడ జగదీశ్వరరావు అన్నారు. ఎస్ఎం పురం క్యాంపస్‌లో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా రాష్ట్రీయ ఏక్తా దివాస్ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులతో జాతీయ సమైఖ్యతపై ప్రతిజ్ఞ చేయించారు. పరిపాలన అధికారి ముని రామకృష్ణ, అకడమిక్ డీన్ కె.మోహన్‌కృష్ణ పాల్గొన్నారు.



శ్రీకాకుళం న్యూకాలనీ: కాకినాడ ఆదిత్య కళాశాలలో పటేల్ చిత్రపటానికి నివాళ్లర్పిస్తున్న దృశ్యం

లావేరు శాఖా గ్రంథాలయంలో..

ఎచ్చెర్ల క్యాంపస్: లావేరు శాఖా గ్రంథాలయంలో సర్దార్ వల్ల భాయ్‌పటేల్ జయంతిని నిర్వహించారు. పటేల్ చిత్ర పటానికి నివాళులర్పించారు. ఆయన గొప్పతనాన్ని విద్యార్థులకు గ్రంథాలయ అధికారి మురపాక శ్రీనివాసరావు వివరించారు.



శ్రీకాకుళం న్యూకాలనీ: పటేల్ చిత్రపటానికి నివాళ్లర్పిస్తున్న స్వరాజ్యలక్ష్మి, సిబ్బంది



రణస్థలం: సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సాయికుమార్



ఎచ్చెర్ల క్యాంపస్: సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం



ఎచ్చెర్ల క్యాంపస్: లావేరు గ్రంథాలయంలో పటేల్ చిప్రటానికి నివాళులర్పిస్తున్న విద్యార్థులు



ఎచ్చెర్ల క్యాంపస్: ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

సమగ్ర ఓటర్ల జాబితా సిద్ధం చేస్తాం

రణస్థలం: రాజకీయ పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన ప్రతి అంశాన్నీ పరిగణలోనికి తీసుకుని తుది ఓటర్ల జాబితా తయారు చేస్తామని ఎచ్చెర్ల నియోజకవర్గం ఎన్నికల పరిశీలన అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.పద్మావతి తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అన్నీ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్లు జాబితాలో చేర్పులు, మార్పులపై మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 309 పోలింగ్ కేంద్రాల్లో ఉన్న అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, బూత్ లెవెల్ ఏజెంట్లు, ఓటర్లతో పోలింగ్ కేంద్రాల వద్ద గ్రామ సభ నిర్వహించి ముసాయిదా ఓటర్ల జాబితాను అందజేయడం జరిగిందన్నారు. అందులో చేర్పులు, మార్పులు ఉంటే పరిగణలోనికి తీసుకుంటామన్నారు. ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమాలు నవంబర్ 4, 5, డిసెంబర్ 3, 4 తేదీల్లో చేపట్టడం జరుగుతుందన్నారు. ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులు ఉంటే డిసెంబర్ 12వ తేదీ లోగా చేసుకోవచ్చన్నారు. ఈ ఏడాది జనవరి 5వ తేదీ నాటికి 2,37,999 మంది ఓటర్లు ఉంటే.. ఇందులో కొత్తగా 6,744 ఓట్లు చేర్చామని, 5,768 ఓట్లు తొలగించామని, చివరిగా ముసాయిదా ఓటర్ల జాబితాలో ఎచ్చెర్ల నియోజకవర్గంలో 2,39,475 మందిఓటర్లు ఉన్నారని వివరించారు. పలువురు టీడీపీ ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ఇంటింటికీ ఓటరు సర్వే సమగ్రంగా చేపట్టలేదన్నారు. రణస్థలం, లావేరు, జి.సిగడాం, ఎచ్చెర్ల తహసీల్దార్ సనపల కిరణ్‌కుమార్, దీలిప్ చక్రవర్తి, పప్పల వేణుగోపాల్, టి.సత్యనారాయణ, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్ పాల్గొన్నారు



మాట్లాడుతున్న ఎస్‌డీసీ పద్మావతి

ఆర్టీసీ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

శ్రీకాకుళం అర్బన్:

ఆర్టీసీ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లించి వారి సమస్యలు పరిష్కరించాలని ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పి.నానాజీ, జిల్లా అధ్యక్షుడు ఎస్.వి.రమణ డిమాండ్ చేశారు. ఈ మేరకు శ్రీకాకుళంలోని అంబేడ్కర్ కూడలి వద్ద ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో శ్రీకాకుళం 1, 2 డిపోలు, టెక్కలి, పలాస డిపోల ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల మహాసభ నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు ఎస్.అప్పారావు, గౌరవాధ్యక్షుడు ఎస్ఎస్ఆర్ శర్మ, ఏపీ అమరావతి జిల్లా అధ్యక్షుడు కె.శ్రీరాములు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఘ జిల్లా అధ్యక్షుడు పి.ముత్యాలరావు, కార్యదర్శి బి.కిరణ్, కోశాధికారి ఆర్.నవీన్‌కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ వి.కృష్ణారావు, జిల్లా జాయింట్ సెక్రటరీ దివాకర్, సభ్యులు వేణుగోపాల్, ఆర్.కృష్ణారావు, ఎస్.వంశీ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి నానాజీ

బంగారునాయుడు సేవలు చిరస్మరణీయం



బంగారునాయుడు తల్లిని సత్కరిస్తున్న డీఎస్పీ

శ్రీకాకుళం క్రైమ్ : జిల్లా పోలీస్ శాఖలో విధులు నిర్వహించి 1992లో మావోయిస్టుల చేతిలో అశువులు బాసిన సబ్ ఇన్‌స్పెక్టర్ సంగిరెడ్డి బంగారునాయుడు సేవలు చిరస్మరణీయమని దిశా డీఎస్పీ ఎస్.వాసుదేవరావు అన్నారు. ఎస్పీ జి.ఆర్.రాధిక ఆదేశాల మేరకు విజయనగరం జిల్లా డెంకాడ మండలం గునపురంపేట గ్రామానికి చెందిన ఎస్.బంగారునాయుడు కుటుంబాన్ని మంగళవారం పరామర్శించారు. తల్లిని సత్కరించి జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ కేంద్రంలో రక్తదానం



రక్తదానం చేస్తున్న యువత

శ్రీకాకుళం కల్చరల్: ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రెల్ల సురేష్ ఆధ్వర్యంలో మంగళవారం రెడ్‌క్రాస్ రక్తనిధి కేంద్రం వద్ద రక్తదాన శిబిరం నిర్వహించారు. పీసీసీ మాజీ జిల్లా అధ్యక్షురాలు బొడ్డేపల్లి సత్యవతి హాజరై రక్తదాతలను అభినందించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు, సభ్యులు కె.సత్యనారాయణ, చిన్మయరావు, చైతన్య, కాంగ్రెస్ సభ్యులు సనపల అన్నాజీరావు, బస్వ షణ్ముఖరావు, మంత్రి నరసింహమూర్తి, ఎల్.సునీల్ పాల్గొన్నారు.

రూ.200 కోట్లతో 'జల్ జీవన్' పనులు

● ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

జి.సిగడాం: ఎచ్చెర్ల నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో రూ.200 కోట్లతో జల్ జీవన్ మిషన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. మండలంలోని దవళపేట పంచాయతీ పరిధి విజయరాంపురం గ్రామంలో జల్ జీవన్ మిషన్ ద్వారా ఏర్పాటు చేసిన తాగునీరు ట్యాంకు, అంగన్‌వాడీ భవనాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేయడంతో తాగునీటి సమస్య పూర్తిస్థాయిలో పరిష్కారవుతుందన్నారు. జి.సిగడాం మండలంలో 91 పనులకు రూ.30.34 కోట్లు, లావేరు మండడంలో 144 పనులకు రూ.44.34 కోట్లు, ఎచ్చెర్ల మండలంలో 180 పనులకు రూ.59.67 కోట్లు, రణస్థలం మండలంలో 202 పనులకు రూ. 60.86 కోట్లు చొప్పున నిధులు మంజూరయ్యాయన్నారు. గ్రామాల్లో పైపులైన్ పనులు పూర్తిచేసి ప్రజలకు తాగునీరు అందించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బత్తుల సన్యాసిరావు, జేసీఎస్ కన్వీనర్ డోల వెంకటరమణ, పేడాడ శ్రీరామమూర్తి, సర్పంచ్‌లు వడిశ మహేశ్వరరావు, బుడారి లక్ష్మణరావు, కంది రమాదేవి, పేడాడ శ్రీనివాసరావు, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పిల్లల శివకుమార్, వైస్ ఎంపీపీలు తోలేటి వెంకటరావు, మీసాల సాధ్వీమణి, ఎంపీడీఓ నిశ్చల, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఏఈఈ బగాది భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

గిరిజన విద్యార్థులకు దుస్తుల వితరణ

శ్రీకాకుళం అర్బన్: ఆరోగ్య సమాజ ఆవిష్కరణలో స్టార్ వాకర్స్ క్లబ్ సేవలు అమోఘమని శ్రీకాకుళం నగర పాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేష్ అన్నారు. శ్రీకాకుళం నగరంలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో మంగళవారం మాజీ మంత్రి సుంకరి ఆళ్వార్ దాస్ జయంతి పురష్కరించుకొని వాకర్స్ ఇంటర్నేషనల్ డే, సర్దార్ వల్లభభాయి పటేల్ జయంతిని పురస్కరించుకొని ఏక్తాదివాస్ కార్యక్రమాన్ని స్టార్ వాకర్స్‌క్లబ్ అధ్యక్షులు శాసపు జోగినాయుడు అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం విశ్రాంత ఆర్మీ ఉద్యోగి గున్ని పురుషోత్తం రూ.40వేలు వెచ్చించి అందించిన స్పోర్ట్స్ దుస్తులను విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీపీఆర్‌ఓ కె. చెన్నకేశవరావు, హారికా కనస్ట్రక్షన్స్ అధినేత హారికా ప్రసాద్, ప్రముఖ గజల్స్ గాయకుడు డాక్టర్ ఎం.వాసుదేవాచారి, వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ కె.సత్యం, మాజీ గవర్నర్లు గేదెల ఇందిరాప్రసాద్, గుడ్ల సత్యనారాయణ, పి.జి.గుప్తా, కె.వి.రమణమూర్తి, ఎన్.సి.సి.అధికారి డాక్టర్ వై.పోలినాయుడు, వాకర్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.



విద్యార్థులకు దుస్తులు అందజేస్తున్న నిర్వాహకులు

ప్రజారోగ్యానికి ప్రాధాన్యం



జి.సిగడాం: సంతవురిటిలో వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

● ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

జి.సిగడాం: గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే సీఎం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. మండలంలోని సంతవురిటి గ్రామ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని మంగళవారం ప్రారంభించారు. గ్రామాల్లో మెరుగైన వైద్యం, మందులు అందజేస్తున్నామన్నారు. స్థానిక సర్పంచ్ బుడారి లక్ష్మణరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్య ప్రదాత సీఎం జగన్

రణస్థలం: పేద ప్రజల ఆరోగ్య ప్రదాత సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ అన్నారు. మండలంలోని వెల్పురాయి గ్రామ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ గ్రామాల్లోనే సామాన్య ప్రజలకు వైద్యం చేరువ చేస్తున్నామన్నారు. ఎంపీడీఓ ఆర్.వి.రమణమూర్తి, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, పార్టీ మండల నాయకుడు చిల్ల వెంకటరెడ్డి, దేవరాపల్లి సర్పంచ్ మీసాల శ్రీనివాసరావు, ఎంపీటీసీ గురాన ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): ఆరోగ్యమే మహాభాగ్యమన్న నానుడి పూర్వం నుంచి ఉన్నదే ఆ దిశగానే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అడుగులు వేస్తున్నారని వైఎస్సార్ సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. శ్రీకాకుళం నగరంలోని శాంతినగర్ కాలనీ సచివాలయం పరిధిలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన సందర్శించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు సాధు వైకుంఠరావు, కోటిపల్లి మోహనరావు, సచివాలయ ఉద్యోగులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



రణస్థలం: వెల్పురాయిలో పౌష్టికాహార స్టాల్‌ను పరిశీలిస్తున్న సాయికుమార్



సేవలను పరిశీలిస్తున్న ధర్మాన రామ్‌మనోహర్ నాయుడు

విద్యార్థులకు కంటిపరీక్షలు

శ్రీకాకుళం రూరల్: జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా పెదపాడులోని బాలికల అంబేడ్కర్ గురుకులంలో మంగవారం విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. దృష్టిలోపం ఉన్న విద్యార్థులకు చికిత్సలు నిర్వహించి 70 మంది ఆఫ్తాలమిక్ అధికారి ఎంఆర్‌కేదాస్ కళ్లద్దాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జ్యోతి, సిబ్బంది పాల్గొన్నారు.



కళ్లద్దాలతో విద్యార్థులు

అయ్యప్ప స్వాములకు అల్పాహారం

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని బొంతావారి వీధిలో ఉన్న కృష్ణార్జున మందిరం (గీతామందిరం) వద్ద కార్తీక మాసం సందర్భంగా 100 మంది అయ్యప్పస్వాములకు అల్పాహారం ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు మిమిక్రీ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. నవంబరు 19, 22, 26, 29, డిసెంబరు 3, 6, 10 తేదీల్లో ఉదయం 7.30 నుంచి 9 గంటల వరకు అందిస్తామని పేర్కొన్నారు.